# కేసముద్రం మున్సిపల్ పీఠంపై 'హస్తం' ముద్ర: చారిత్రక ఘట్టానికి నాంది!

**మహిళా శక్తికి పట్టం: కేసముద్రం మున్సిపాలిటీలో మొదలైన మహిళా పాలన.**

**తొలి చైర్‌పర్సన్‌గా బానోతు సునీత: రికార్డు సృష్టించిన కాంగ్రెస్ అభ్యర్థిని.**

**వైస్ చైర్‌పర్సన్‌గా అల్లం రామ: అనుభవానికి దక్కిన అరుదైన గౌరవం.**

**అభివృద్ధి బాటలో కొత్త పాలకవర్గం: ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి.**

**మున్సిపాలిటీలో నూతన అధ్యాయం: ఉత్సాహంగా సాగిన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారోత్సవం**

**కాంగ్రెస్ క్లీన్ స్వీప్: విపక్షాలకు అందకుండా మున్సిపల్ పీఠం కైవసం.**

**మున్సిపాలిటీలో కొత్త వెలుగులు మహిళా నాయకత్వంలో అభివృద్ధి పథం!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 16:** మహబూబాబాద్ జిల్లా రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. కేసముద్రం నూతన మున్సిపాలిటీలో సోమవారం ఒక అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. మున్సిపల్ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మహిళా శకం ప్రారంభమైంది. మున్సిపల్ తొలి చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోతు సునీత ఎన్నిక కావడంతో పట్టణ వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. కౌన్సిలర్ల ఏకగ్రీవ మద్దతుతో ఆమె ఈ ప్రతిష్టాత్మక పదవిని అధిష్టించారు. **ఉత్సాహంగా సాగిన ప్రమాణస్వీకారం:** నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రజాప్రతినిధులందరూ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు, బాణసంచా హోరుతో కేసముద్రం మార్మోగిపోయింది. **అనుభవానికి తోడుగా యువ నాయకత్వం:** చైర్‌పర్సన్‌గా బానోతు సునీత ఎన్నిక కాగా, వైస్ చైర్‌పర్సన్‌గా మాజీ సర్పంచ్, సీనియర్ నాయకురాలు అల్లం రామ బాధ్యతలు చేపట్టారు. ఒకవైపు యువతరం ఆలోచనలు, మరోవైపు అల్లం రామ గారి సుదీర్ఘ రాజకీయ అనుభవం తోడైతే కేసముద్రం రూపురేఖలు మారుతాయని పట్టణ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మహిళా సాధికారతకు ఈ ఎన్నిక ఒక నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. **అభివృద్ధే మా అజెండా చైర్‌పర్సన్ బానోతు సునీత:** పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్‌పర్సన్ బానోతు సునీత మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. "కేసముద్రం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వంద శాతం నిలబెట్టుకుంటాను. ఇది కేవలం ఒక పదవి కాదు, బాధ్యత. ప్రతి వార్డులో పర్యటించి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. పారదర్శకమైన మరియు అవినీతి రహిత పాలనను ప్రజలకు చేరువ చేస్తాం" అని ఆమె స్పష్టం చేశారు. **స్వాగతిస్తున్న ప్రజలు:** మున్సిపల్ పీఠం కాంగ్రెస్ వశం కావడం, ఇద్దరు మహిళలు అత్యున్నత పదవుల్లో కొలువుదీరడంపై స్థానిక మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కొత్త పాలకవర్గం నేతృత్వంలో కేసముద్రం మోడల్ మున్సిపాలిటీగా ఎదుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## విజయవంతంగా ఆర్.వి ఫౌండేషన్ క్రికెట్ పోటీలు





**తొలి అక్షరం/మేడిపల్లి /ఫిబ్రవరి 16:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలో విజేతగా నిలిచిన పీర్జాదిగూడ జట్టుకు 20,000/- నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్ అప్ టీం రెడ్ స్కోర్పియన్స్ జట్టుకు 10,000/- రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, బెస్ట్ బ్యాట్స్మెన్ సమీర్, బెస్ట్ బౌలర్ రాహుల్ లకు ప్రత్యేక బహుమతులు అందించారు. పీర్జాదిగూడ మేడిపల్లి డివిజన్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి యువకుల్లో ప్రోత్సాహం నింపేందుకు ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ 26 డివిజన్ ల ఇంచార్జ్ లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ యువకులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభముల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

## భోళా శంకరుడి అనుగ్రహ అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మహాశివరాత్రి పండుగ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పలు దేవాలయాలను సందర్శించారు. ముందుగా హన్మకొండలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించిన ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఈ మహా శివరాత్రి సందర్భంగా ప్రజలందికి ఆరోగ్యం అష్టశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు. ఆ తరువాత ఈ రోజు మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని వేయిస్తంభాల దేవాలయం మరియు సిద్ధేశ్వర స్వామి ఆలయనికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని అన్నారు, భక్తులు అత్యవసరా సమయాల్లో ఉపయోగపడేవిధంగా వైద్య శిబిరాలను కూడ ఏర్పాటు చేశామన్నారు, ఇతరుల ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ల ద్వారా అందరూ స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు డా. గోదా, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ,సిబ్బంది తదితరులు ఉన్నారు.





## బిసి బాలుర వసతి గృహం వద్ద రోడ్డుపై మోరి మురికి నీరు





**తొలి అక్షరం/ రామన్నపేట ఫిబ్రవరి16:** రామన్నపేట బి.సి.బాలుర వసతి గృహం వద్ద రోడ్డుపై మురికి నీరు పారుతూ పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుచున్నవి.దీనికి కారణం ఆ ప్రాంతంలో మోరీ నిర్మించకపోవడం.కావున నూతన సర్పంచ్ పాలకవర్గం మరియు పంచాయతీ సెక్రెటరీ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను త్వరగా పరిష్కరరించాలని కాలనీ ప్రజలు పాదాచారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# తొర్రూర్‌లో మున్సిపల్ హైడ్రామా

**● చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా ● పోటాపోటీగా బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ● పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు**



బిఆర్ఎస్ పార్టీ నేతలు




కాంగ్రెస్ శ్రేణులు చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని గట్టి ప్రయత్నాలు చేశాయి.



కాంగ్రెస్ పార్టీ నేతలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం),ఫిబ్రవరి16:** తొర్రూర్ మున్సిపాలిటీ వేదికగా సోమవారం రాజకీయ రణరంగం నెలకొంది.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉత్కంఠకు, హైడ్రామాకు దారితీసింది. గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరుతో పట్టణంలో హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది.

### అగ్రనేతల వ్యూహ ప్రతివ్యూహాలు:

ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇరు పార్టీలు తమ అగ్రనేతలను క్షేత్రస్థాయిలోకి దించాయి.





### బీఆర్ఎస్ పట్టు:

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయంగా కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు.తన పట్టు నిలుపుకునేందుకు ఆయన వ్యూహాలకు పదును పెట్టారు.

### కాంగ్రెస్ జోరు:

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని గట్టి ప్రయత్నాలు చేశాయి.

### పోలీస్ పహారా.. హోరెత్తిన నినాదాలు:

పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉండటంతో మహబూబాద్ జిల్లా ఎస్పీ నేతృత్వ ంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లోకి అపరిచితులు రాకుండా డీఎస్పీ, ఎస్ఐలు కట్టుదిట్టమైన భద్రతను పర్యవేక్షించారు. ఇరు పార్టీల కార్యకర్తలు పోటీపడి నినాదాలు చేయడంతో మున్సిపల్ పరిసరాలు మార్మోగాయి.

### వాయిదా వేసిన అధికారులు:

సుదీర్ఘ చర్చలు, వాదోపవాదాల అనంతరం నాటకీయ పరిణామాల మధ్య అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. కోరం లేకపోవడం లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రక్రియను నిలిపివే స్తున్నట్లు ప్రకటించారు. గెలుపుపై ధీమాతో ఉన్న ఇరు పక్షాల్లో ఈ నిర్ణయం నిరాశను మిగిల్చింది. ఎన్నిక వాయిదా పడటంతో తదుపరి అడుగు ఎటు పడుతుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 16:** రాయపురంలి గ్రామానికి చెందిన బొజ్జ ఆశయ్య సావిత్రమ్మల కుమారుడైనటువంటి బొజ్జ తరుణ్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన లికార్యదర్శిలిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

